రెండుతోకలపులి

శ్రీ
పింగళి
వెంకట సుబ్బారావు

రామనాడు జిల్లా కక్షలకు పెట్టినది పేరు. పట్టణ వాసులకు టీపార్టీలు సరదా. పల్లెటూరి వారికి పట్టుదలలు సరదా. ఉభయులకూ వ్యయము సమానమే కాని, అదనముగా పల్లెటూరివారికి శిక్షలు లభించు తాయి.

అసలు పేరు మహమ్మదు సాయెబుపురము. వాడుకలో మసాయిపురము క్రింద తేలింది. మసాయి పురములో దేవర్‌లు, నాడార్లు అను రెండు తెగ లున్నా రు. ఆగ్రామమంతకీ వీరిరువురసంఖ్యే ఎక్కువ. ఏతగవు వచ్చినా వీరిరువుర మధ్యనే.

ఉన్నరహస్య మేమంటే, తాతలనాడు నాడా ర్లు కల్లుగీత గీశారట. అందుచేత తమకన్న తక్కువ జాతివారని దేవర్ల అభిప్రాయము. ఎన్నడో జరిగిన విషయాన్ని పురస్కరించుకొని, సందుదొరికిందంటే, నాడార్లను అవమానించని రోజంటూ ఉండదు. పైగా నాడార్లు తమకన్నా పచ్చ, పచ్చగా ఉండనా రని కడుపుమంటకూడా కొంతకారణం,

నవరాత్రులలో దేవరలు 'పులివేషం' బయలు దేర తీస్తారు. అది అనాదిగా వస్తూఉన్న ఆచారం. "దేవుడు పెళ్లికి అందరూ పెద్దలే! దేవర్ల మొగాన్నే ప్రొద్దుపొడిచిందా? యీపర్యాయము మన మెందుకు పులివేషము వేయించకూడదు." అని నాడార్లు కూడ బలుకు కొని సరే అంటే సరే అనుకున్నారు. కాని 'వెధవది దేవరలు వేయించినట్టు పులికి ఒక్కతోక కర్మం ఏమిటి! యీపర్యాయం ఒకటి ఎక్కువచేద్దా మని 'రెండుతోకల పులిని' బయలుదేర తీయాల న్నారు.

మహార్నవమినాడు 'రెండుతోకలపులి' వస్తు న్నాదని, మసాయిపురమంతా గుప్‌మని పోయింది. 'అమ్మా! నాడార్ల కప్పుడే కళ్లింతమీదకు వచ్చాయా! జాతి తక్కువ వెధవలకు పులికి రెండు తోకలు కన బడ్డాయా! దేవరలకన్న ఎక్కువ వారమని కాక పోతే, పులివేషం వేయించటానికి ఎన్నిగుండె లుం డాలి? ఒకనారి భగతం పట్టేనేగాని, యీపల్లదింపు ఆనాటి కానాడు ఎక్కువై పోతుంది అని సంయ్యి, అంటే సంయ్యి అని దేవర్లు ఉగ్రులయిపోయారు. బా ణాకర్రలు, యీటిలు, కత్తులు జాగ్రత్త చేసుకొని ఒక్క తొకరు పెద్దబజారు సమీపానికి చేరుకున్నారు.

పిల్లలు, పెద్దలు, ఆడరిగులు, వీరేమిటి, వారే మిటి చుట్టుప్రక్కల పదిమైళ్ల దూరములో ఉన్న ఆ బాలగోపాలమును సాయిపురము నిండిపోయారు. ఏక కోలహాలముగా తప్పెటలు, బూరలు, బాజాబజంత్రీ లతో ఊరంతా మారుమ్రోగి పోయింది. అదేప్రథమ పర్యాయమేమో, పులివేషముకూడా, అందరు ముక్కు మీద వ్రేలువేసుకొనేటట్టు తయారుచేశారు. ఖర్చెంత యిందీ నాడార్లకు గమనమే లేదు. కల్లుకుండలసం గతి, అసలు ఒళ్లూ, పైతెలిస్తేగా లెఖ్ఖ ఉండడానికి.

సంబరం నాడార్ల వీధినుంచి బయలుదేరి, గ్రామ నావడి మీదుగావచ్చి, మట్టిచెట్టు మలుపుతిరిగి తేనే గాని పెద్ద బజారుకు రాదు. అంతవరకు అచ్చటచ్చట ఉన్న దేవరలంతా, సంబరము మలుపు దగ్గణకు వచ్చే సరికి, గిరిచుట్టవేశారు.

నాడార్లు మాత్రము తక్కువ వారా! వారం తకుముందే ఆలోచించి ఉండడముచేత సిద్ధంగానే ఉ న్నారు. "తన్ను, కొట్టు, పొడువు" అనే కేకలే సర్వ త్రావినబడుతున్నాయి. చూడవచ్చినవారు కూడా, ఒకటో, అరోదాయనాలు పుచ్చుకోకుండా బయట పడలేదు. 'రెండుతోకలపులి' యీ అల్లరులలో తోక త్రెంచుకొని పారిపోతూ ఉంటే, దేవర ఆసామీ ఎవ రో చూచి, చచ్చేటట్టు కొట్టేడు. రెండు పార్టీలవారికి బలమైన దెబ్బలు తగిలాయి. ప్రమాదము మాత్రము సంభవించలేదు.

తెల్లవారే టప్పటికి ఎర్రటోపీలవారు హాజ రయ్యారు. ఊళ్లో వున్నవారిని, లేనివారిని కలిపి దొమ్మీనేరముక్రింద 100 మంది దేవరలను, 88 మంది నాడార్లను ఛార్జిషీటు చేసి, రామ్నాడు జాయింటు మేజస్ట్రేటుగారివద్ద హాజరు పెట్టారు.

మేజస్ట్రేటు క్రొత్తవాడయినా అతి చురుకైన వాడు వ్యవహారమంతా ఒక్క తృటిలో గ్రహించాడు.

వ్యవసాయం తొందరలనుంచి, వుభయ పార్టీలవారు రాజీనామాకు సిద్ధమని, రాజీనామా పిటిషను కోర్టు లారు అనుమతించ వలసినదని ప్లీడర్లు ప్రార్థేయపడ్డారు. అలాసగేమిరా వీలులేదని, చలోక్తిగా నేరము ఒప్పుకుంటే ఎవరిదారి వారు వెళ్లవచ్చునని మేజస్ట్రీటు సూచించాడు. ఏమనుకున్నారో వుభయపార్టీలవారు తమ, తమ నేరాలు ఒప్పుకున్నారు.

మరుసటిరోజు తీర్పు. కోర్టు హాలంతా కిటకిట లాడిపోతున్నాది. దేవర్లమట్టుకు దేవర్లు, నాడార్ల మట్టుకు నాడార్లు నీరుకారిపోతున్నారు. చేతికందివచ్చిన కుమారులుంటే వారితోనో, చుట్టపక్కాలతోనో, యిరుగు, పొరుగువారితోనో ఎవరిమట్టుకు వారు, జైలుకు వెళ్ళిపోతున్నామనే గుండె బేజారుతో అప్పగింతట నాగిపోతున్నాయి. స్త్రీలఘోష చెప్పడానికి వీలులేదు. పిల్లలు పాలుకోసం ఒకటే గ్రుక్కపెట్టి ఏడ్పు. "అమ్మా, అన్నము మూటవిప్పవే" అంటూ జ్ఞానంవచ్చిన పిల్లల తొద వేరొకవంక. భయంలేదే? పిల్లల అతి, గతి కనుక్కోనేమే ఆనే అత్తగార్ల సాదింపులు ఒకవంక. ఇలా కోర్టుబయిటా, లోపలా ఒకటే రణగుణ ధ్వనిగా వుంది. పదొకండు గంటలు అనే టప్పటికి మేజస్ట్రీటుగారు బెంచి ఎక్కారు. హాలంతా నిశ్శబ్దమయి పోయింది.

ముద్దాయిలను తలో రెండువందలు అపరాధము క్రింద కాకుండా, బైండు ఓవర్ క్రింద దర్శించుకొమ్మన్నారు. రెండుసంవత్సరాల పాటు పోట్లాట ఊరి పొలిమేర లోపల జరగకూడదనిన్నీ, అలా జరిగే పక్షమందు, రెండువందలు పోగొట్టుకోడమే కాకుండా, శిక్షలకు కూడా పాత్రులు కాగలరని కోర్టువారు తీర్పు యిచ్చారు.

అప్పటినుంచి పులిఅన్నా, పులివేసం అన్నామ సాయి గ్రామంలో యిప్పటికీ ప్రక్కబెదురే!

(ఎస్. రె. కట్టూర్, ఐ. సి. ఎస్, గారికథ ననుసరించి)

300 రూపాయిల బహుమతి

ఇస్తాము మా మందులు పనిచేయవని ఋజువుచేసినవారికి

జన్మ నిగ్రహం: మొదటి రతిలో వరుసగా 7 రోజులు తీసుకుంటే ఇక బ్రతికి ఉన్నన్నాళ్లు పడుపురాదు. పెద్ద, పెద్ద డాక్టర్లు, జన్మనిగ్రహ శాస్త్రజ్ఞులు అంతా దీని గుణాలను కొనియాడారు. ఎలాంటి అపాయాలూ కలుగవు. శాశ్వతంగా రూ 5-0-0. ఒకసంవత్సరానికి రు 2-8-0.

ఫ్లామెన్స్: (బిళ్లలు): ఋతుదోషాలన్నీ ఎగిరిపోయి సరిగా నెలనెలకీ బహిష్టవుతూ ఉంటారు ఎలాంటి బాధా లేక ఈ మందును సేవించితే రూ 6-8-0.

ఎలిక్సర్ నల్వైన్: బంగారం ఉంది. నరముల బలహీనతకి, శుక్లనష్టానికి, నపుంసకత్వానికి, ఇలాంటి వ్యాధులన్నింటికీ వజ్రాయుధం లాగా పని చేస్తుంది. 15 రోజులకు 2-12-0. నెలకు రు. 5-0-0.

M. R. VERMAN,

Post Box No. 27 (D. 937) AMRITSAR (INDIA)